339)వరాళి

ప॥ ఏటిజాణతనమే యేమే నీవు। కోటిమైనా యాటది కక్కూరితికి జొచ్చునా॥

చ॥ వరుసకువచ్చి యావనిత గాచుకుండగా। యెరవులసన్న బతినేల పిల్చేవే।
తెరమఱుంగున నొక్కోతకు మీదెత్తినమోవి। యిరవుగ నీకది యెంగిలిగాదా॥

చ॥ పొందైనయాపె యింటిలో బోనము వెట్టకుండగా। విందు నీవేల చెప్పేవే విభునికిని।
అందాకె మనసుపెట్టినటు వంటికాగిలి। కిందటనే వాడి మిగిలినదిగాకా॥

చ॥ సేసపెట్టినమగువ చెఱగువట్టుకుండగా। ఆసతో నేవెట్టు గూడి యలరితివే।
యీసరినే శ్రీవేంకటేశుడిట్టె నన్నుగూడె। వోసరించితే బువ్వము పూరబొత్తుగాదా॥